# పదికాలాలపాటు భద్రపర్చుకుంటా

◆ ఎమ్మెల్యే ఆల వెంకటేశ్వర్‌రెడ్డి ◆ తల్లి వరలక్ష్మి ఆశీర్వాదం తీసుకున్న ఎమ్మెల్యే

◆ గ్రామాల్లో ఘనంగా ఎమ్మెల్యే ఆల జన్మదిన వేడుకలు ◆ యువకుల రక్తదానం ◆ అనాథపిల్లలకు బుక్స్, బట్టల పంపిణీ



దేవరకద్ర : కేసీఆర్ కిట్లను అందజేస్తున్న జెడ్పీ చైర్‌పర్సన్



దేవరకద్ర : కేక్‌కట్ చేస్తున్న నాయకులు



భూత్పూర్ : అన్నాసాగర్‌లో తల్లి వరలక్ష్మితో కలిసి కేక్‌కట్ చేస్తున్న ఎమ్మెల్యే ఆల

భూత్పూర్, సెప్టెంబర్ 30 : దేవరకద్ర ఎమ్మెల్యే ఆల వెంకటేశ్వర్‌రెడ్డి జన్మదిన సందర్భంగా శనివారం పట్టణంలోని శ్రీరామలింగేశ్వరస్వామి ఆలయంలో ఎమ్మెల్యే ఆల వెంకటేశ్వర్‌రెడ్డితోపాటు సతీమణి ఆల మంజుల, కూతురు పూజలు నిర్వహించారు. అనంతరం ఎమ్మెల్యే కార్యకర్తలను ఉద్దేశించి మాట్లాడుతూ తన జన్మదినోత్సవానికి తరలివచ్చిన ప్రతి కార్యకర్తకు మొదటగా అభివాదం తెలిపారు. అనంతరం జన్మదిన కేక్‌కట్ చేసి మొదటగా తన సతీమణి ఆలమంజులకు తినిపించారు. అనంతరం మున్సిపల్ చైర్మన్ సత్తూర్ బస్వరాజ్ గౌడ్, ఎంపీపీ శేఖర్‌రెడ్డిలకు తినిపించారు. అన్నాసాగర్‌లో తన తల్లి వరలక్ష్మితో ఆశీర్వాదం తీసుకొని కార్యకర్తలను కలిశారు. అదేవిధంగా మండలంలోని కొత్తమొల్గర, మద్దిగట్ల గ్రామాల్లో ఎమ్మెల్యే జన్మదిన వేడుకలను శనివారం ఘనంగా నిర్వహించారు. కొత్తమొల్గరలో రైతుబంధు సమితి మండలాధ్యక్షుడు నర్సింహాగౌడ్, మద్దిగట్లలో ఎంపీపీ కదిరె శేఖర్‌రెడ్డి కేక్‌కట్ చేసి కార్యకర్తలకు పంపిణీ చేశారు. కార్యక్రమంలో రైతుబంధు సమితి మండలాధ్యక్షుడు నర్సింహాగౌడ్, కౌన్సిలర్లు శ్రీనివాస్‌రెడ్డి, బాలకోటీ, కోఆప్షన్ సభ్యులు అజీజ్, జాకీర్, ముడా డైరెక్టర్లు చంద్రశేఖర్‌గౌడ్, సాయిలు, మాజీ సర్పంచ్ సత్తూర్ నారాయణగౌడ్, నాయకులు గోప్లాపూర్ సత్యనారాయణ, మనెమోని సత్యనారాయణ, మురళీధర్‌గౌడ్, అశోక్ గౌడ్, వెంకట్రాములు, నర్సింహారెడ్డి, బోరింగ్ నర్సింహులు, గడ్డంరాములు పాల్గొన్నారు.

## దేవరకద్రలో..

దేవరకద్ర, సెప్టెంబర్ 30 : మండలంలోని బస్వాపూర్‌లో ఎమ్మెల్యే ఆల వెంకటేశ్వర్‌రెడ్డి పుట్టినరోజు సందర్భంగా గ్రామంలోని ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలల్లో ఎంపీపీ రమా, సర్పంచ్ హన్మంతు విద్యార్థులతో కలిసి కేక్‌కట్ చేశారు. అనంతరం విద్యార్థులకు పండ్లు పంపిణీ చేశారు. అదేవిధంగా ఎమ్మెల్యే ఆల జన్మదినం సందర్భంగా దేవరకద్ర మండల కేంద్రంలోని శ్రీనివాసగార్డెన్‌లో ఎమ్మెల్యే ఆల కార్యకర్తల సమక్షంలో జన్మదిన వేడుకలను ఘనంగా జరుపుకొన్నారు. హైదరాబాద్‌లోని మలక్‌పేట్ యశోద దవాఖాన వారి సౌజన్యంతో గుండె, క్యాన్సర్ సంబంధిత వైద్య పరీక్షలను నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా పరిషత్ చైర్ పర్సన్ స్వర్ణాసుధాకర్‌రెడ్డి దేవరకద్ర మేజర్ గ్రామ పంచాయతీ కార్మికులకు కేసీఆర్ కిట్‌లను పంపిణీ చేశారు. రక్తదాన శిబిరంలో దాదాపు 220 మంది రక్తదానం చేశారు.

## విద్యార్థులకు ల్యాప్‌టాప్‌లు అందజేత

ఎమ్మెల్యే ఆల వెంకటేశ్వర్‌రెడ్డి జన్మదినం సందర్భంగా నియోజకవర్గంలోని వివిధ గ్రామంలోని నిరుపేద విద్యార్థులు ఇంజినీరింగ్, మెడికల్ చదువుతున్న పది మంది నిరుపేద విద్యార్థులకు హైదరాబాద్ సీటీ న్యూరో దవాఖాన వారి సహకారంతో విద్యార్థులకు ఎమ్మెల్యే ఆల ల్యాప్‌టాప్‌లను అందచేశారు. కార్యక్రమంలో నాయకులు రవీందర్‌రెడ్డి, మధుసూదన్‌రెడ్డి, రాంచంద్రయ్య, రాజశేఖర్, కతలయ్య, ప్రభాకర్‌రెడ్డి, గౌసోద్దీన్, పాషా, జెడ్పీటీసీ స్వర్ణాసుధాకర్ రెడ్డి, ఎంపీపీ రమాదేవి, జెడ్పీటీసీ అన్నపూర్ణ, ముడా డైరెక్టర్ రాజు, మార్కెట్ కమిటీ చైర్మన్ విజయ, సహకర సంఘం అధ్యక్షుడు నరేందర్‌రెడ్డి, కొండారెడ్డి, మండలాధ్యక్షుడు నర్సింహారెడ్డి, నాయకులు పాల్గొన్నారు.

## మూసాపేటలో..

మూసాపేట, సెప్టెంబర్ 30 : ఎమ్మెల్యే ఆల వెంకటేశ్వర్‌రెడ్డి జన్మదిన వేడుకలను అడ్డాకుల, మూసాపేట మండల పార్టీ శ్రేణులు ప్రజలతో కలిసి ఘనంగా జరుపుకొన్నారు. మూసాపేట మండలం నిజాలాపూర్ గ్రామస్తులు మూసాపేట జాతీయ రహదారి నుంచి భారీ మోటర్ సైకిల్ ర్యాలీతో స్వాగతం పలుకుతూ ఎమ్మెల్యే ఆలను కూడా మోటర్ సైకిల్ ర్యాలీలో పాల్గొన్నారు. గ్రామంలో ఇటీవల రూ.22లక్షలతో నిర్మించిన తాగునీటి ట్యాంకును ఎమ్మెల్యే ఆల ప్రారంభించారు. అదే విధంగా గ్రామ యువకులు ఎమ్మెల్యే ఆల పుట్టిన రోజు సందర్భంగా ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన రక్తదాన శిబిరాన్ని ఎమ్మెల్యే ప్రారంభించారు. అదేవిధంగా మూసాపేట బీఆర్‌ఎస్ మండలాధ్యక్షుడు లక్ష్మీనర్సింహయాదవ్ మహబూబ్‌నగర్ ఏనుగొండలోని అనాథాశ్రమంలోని చిన్నారులకు బట్టలు, బ్యాగులు, దప్పట్లు పంపిణీ చేశారు. కార్యక్రమంలో జెడ్పీటీసీ ఇంద్రయ్యాసాగర్, బీఆర్‌ఎస్ మండలాధ్యక్షుడు లక్ష్మీనర్సింహా యాదవ్, కొండయ్య, రఘుపతిరెడ్డి, చంద్రశేఖర్, వెంకటేశ్వర్‌రెడ్డి పాల్గొన్నారు.

## అడ్డాకులలో..

అడ్డాకుల మండల ప్రజలు ఎమ్మెల్యే ఆల వెంకటేశ్వర్‌రెడ్డి జన్మదిన వేడుకను ఘనంగా జరుపుకొన్నారు. అడ్డాకుల బస్టాండ్ అవరణలో కేక్‌కెట్ చేసి అందరికీ పంచి పెట్టారు. అనంతరం ఎమ్మెల్యే ఆల వెంకటేశ్వర్‌రెడ్డి వద్దకు ర్యాలీగా వెళ్లి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో ఎంపీపీ దోనూరు నాగార్జునరెడ్డి, బీఆర్‌ఎస్ మండలాధ్యక్షుడు శ్రీనివాస్‌రెడ్డి, విజయ్‌కుమారెడ్డి, నాయకులు, తదితరులు పాల్గొన్నారు.



అడ్డాకులలో కేక్ కట్ చేస్తున్న ఎంపీపీ నాగార్జునరెడ్డి



పిల్లలకు బ్యాగులు పంపిణీ చేస్తున్న నాయకులు

# పేదల ఆరోగ్యానికి సర్కారు భరోసా

రాజాపూర్, సెప్టెంబర్ 30 : అనారోగ్య కారణంగా ప్రైవేట్ దవాఖానలో చికిత్స పొందుతున్న పేదల ఆరోగ్యానికి ప్రభుత్వం భరోసా ఇస్తుందని డీసీఎంఎస్ జిల్లా చైర్మన్ ప్రభాకర్‌రెడ్డి అన్నారు. ఇటీవల అనారోగ్యంతో ప్రైవేట్ దవాఖానలో చికిత్స పొందిన బీబీనగర్ తండాకు చెందిన కవితకు వైద్య ఖర్చుల నిమిత్తం సీఎం సహాయనిధి నుంచి మంజూరైన రూ.లక్ష చెక్కును శనివారం బాధిత కుటుంబానికి అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం పేదలకు ఏకష్టం వచ్చిన అన్ని విధాలుగా అండగా ఉంటుందన్నారు. కార్యక్రమంలో బీఆర్‌ఎస్ మండలాధ్యక్షుడు శ్రీశైలంయాదవ్, వెంకట్‌నాయక్, విజయ్‌రాథోడ్, ఫయాజ్ పాల్గొన్నారు.

## ప్రారంభోత్సవానికి సిద్ధంగా
# రెవెన్యూ, భూసార పరీక్షాకేంద్రాలు



జడ్చర్లలో ప్రారంభోత్సవానికి సిద్ధమవుతున్న తాసీల్దార్, భూసార పరీక్షాకేంద్రాలు

జడ్చర్ల, సెప్టెంబర్ 30 : జడ్చర్లలోని సిగ్నల్‌గడ్డ వద్ద నిర్మిస్తున్న జడ్చర్ల తాసీల్దార్ కార్యాలయం, సహాయ వ్యవసాయ సంచాలకులు, భూసార పరీక్షా కేంద్రాలు ప్రారంభోత్సవానికి సిద్ధమవుతున్నాయి. దాదాపు రూ.2కోట్ల నిధులతో రెవెన్యూ కార్యాలయం, భూసార పరీక్షా కేంద్రాలను ఒకే భవనంలో నిర్మించారు. ఇందుకు సంబంధించిన నిర్మాణ పనులు చురుకుగా సాగుతున్నాయి. నిర్మాణ పనులు దాదాపు పూర్తికాగా పేయింటింగ్‌తో ఇతర పనులు చురుకుగా సాగుతున్నాయి. తాసీల్దార్ కార్యాలయం, భూసారపరీక్షా కేంద్రాలు శిథిలావస్థకు చేరడంతో ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి చొరవతో రెండు కార్యాలయాలకు నూతన భవనాలను ఒకే వద్ద నిర్మిస్తున్నారు. దీంతో భవన నిర్మాణ పనులను వేగంగా నిర్వహించడం జరుగుతుంది. త్వరలో అసెంబ్లీ ఎన్నికలు వచ్చే అవకాశం ఉండడంతో ప్రస్తుతం కొనసాగుతున్న తాసీల్దార్ కార్యాలయం ఇబ్బందిగా మారనున్నది. దీంతో నూతన భవనంలోనే ఎన్నికల ప్రక్రియను నిర్వహించేందుకు జిల్లా అధికారులు చూస్తున్నారు. అందుచే భవననిర్మాణ పనులను వేగవంతగా చేపడుతున్నారు. కాగా తాసీల్దార్, భూసార పరీక్షా కేంద్రాలను ఈ వారం రోజుల్లోనే ప్రారంభించేందుకు అన్ని ఏర్పాటు చేస్తున్నట్లు తెలుస్తుంది. ఈ భవనం పూర్తయితే తాసీల్దార్ కార్యాలయంతోపాటు భూసార పరీక్షా కేంద్రం ఏడీఏ కార్యాలయాలు ఇక్కడే విధులు నిర్వర్తించనున్నారు. అయితే రెవెన్యూ కార్యాలయం కింది భాగంలో ఏర్పాటు చేస్తుండగా సహాయ వ్యవసాయ సంచాలకులు, భూసార పరీక్షా కేంద్రాన్ని పైఅంతస్తులో ఏర్పాటు చేయనున్నారు. ఇందుకు సంబంధించిన పనులు సాగుతున్నాయి.

# పలు వార్డుల్లో స్వచ్ఛత కార్యక్రమం

మహబూబ్‌నగర్‌టౌన్, సెప్టెంబర్ 30 : పురపాలిక శాఖ ఆధ్వర్యంలో శనివారం మున్సిపాలిటీ పరిధిలో ఆయా వార్డుల్లో స్వచ్ఛత కార్యక్రమాన్ని నిర్వహించారు. ఆయా వార్డుల్లో కౌన్సిలర్లు రాణి, అనంతారెడ్డి, యాదమ్మ, నరేందర్, నీరజా, వనజా, ఆనంద్‌గౌడ్ తదితరులు వీధుల గుండ ప్లాస్టిక్ కవర్లు, పేపర్ల చెత్తను తొలగించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ స్వచ్ఛ పట్టణంగా మహబూబ్‌నగర్‌ను తీర్చిదిద్దుతామన్నారు. ప్రతి వార్డులో ప్రజలు చెత్తను తడి, పోడిగా వేరు చేసి పుర సిబ్బందికి అందజేయాలని విజ్ఞప్తి చేశారు. ర్యాలీ పుర వీధుల గుండ నిర్వహించి, చెత్తరహితంగా మహబూబ్‌నగర్‌గా మార్చాలని ప్రతిజ్ఞ చేయించారు. కార్యక్రమంలో మున్సిపల్ అధికారులు, మున్సిపల్ జవాన్లు, సిబ్బంది, వార్డు ప్రజలు పాల్గొన్నారు.

# 3న ముదిరాజ్ ఆత్మీయ సమ్మేళనం



సమావేశంలో మాట్లాడుతున్న నాయకులు

మహబూబ్‌నగర్ అర్బన్, సెప్టెంబర్ 30 : మహబూబ్‌నగర్ పట్టణం ఏనుగొం డ సమీపంలోని జేజేఆర్ ఫంక్షన్ హాల్‌లో ఈనెల 3న తెలంగాణ ముదిరాజ్ మహాసభ ఆధ్వర్యంలో ముదిరాజ్ ఆత్మీయ సమ్మేళనాని నిర్వహిస్తామని తెలంగాణ ముదిరాజ్ సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు పెద్ద విజయ్ ముదిరాజ్, జిల్లా అధ్యక్షుడు కిశోర్ ముదిరాజ్ తెలిపారు. శనివారం జిల్లా కేంద్రంలోని ఆర్‌అండ్‌బీ అతిథి గృహంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడారు. మహబూబ్‌నగర్ జిల్లాలో అత్యధిక జనాభా కలిగిన ముదిరాజ్‌లకు మంత్రి శ్రీనివాస్‌గౌడ్ అన్ని విధాలుగా అండగా నిలిచారని.. అనేక ఉన్నత పదవులు ఇచ్చారని గుర్తుచేశారు. పట్టణంలోని వీరణపేట, టీడీగుట్ట, ప్రేమ్‌నగర్ ప్రాంతాల్లో ముదిరాజ్ సంఘాలకు కమ్యూనిటీ భవనాలకు స్థలంతోపాటు నిధులు మంజూరు చేశారని పేర్కొన్నారు. గతంలో శ్రీనివాస్‌కాలనీలో ముదిరాజ్ సంఘానికి స్థలం ఉన్నప్పటికీ నిధులు లేక నిరూపయోగంగా ఉందన విషయాన్ని మంత్రి శ్రీనివాస్‌గౌడ్ దృష్టి తీసుకెళ్లాగా తక్షణమే రూ.3కోట్ల నిధులు మంజూరు చేశారని హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఆత్మీయ సమ్మేళనంతోపాటు అభినందన సభ నిర్వహించి మంత్రి శ్రీనివాస్ గౌడ్‌ను ఘనంగా సన్మానించి ముదిరాజ్ ఐక్యతను చాటుతామన్నారు. ఈ కార్యక్రమానికి శాసన మండలి డిప్యూటీ చైర్మన్ బండ ప్రకాశ్ హాజరవుతారని పేర్కొన్నారు. ఆత్మీయ సమ్మేళనానికి ముందు ముదిరాజ్ యువత ఆధ్వర్యంలో క్లాక్‌టవర్ నుంచి శ్రీనివాస కాలనీ వరకు బైక్ ర్యాలీ నిర్వహించి, ముదిరాజ్ భవనానికి భూమిపూజ నిర్వహిస్తామన్నారు. జిల్లా ముదిరాజ్ కులస్తులు పెద్ద ఎత్తున హాజరై విజయవంతం చేయాలని కోరారు. కార్యక్రమంలో ముడా చైర్మన్ గంజి వెంకన్న, మున్సిపల్ వైస్ చైర్మన్ గణేశ్, బీఆర్‌ఎస్‌కేవీ జిల్లా అధ్యక్షుడు కృష్ణమోహన్, రామకృష్ణ, రాజు, వెంకన్న, పరమేశ్, ముదిరాజ్ సంఘం జిల్లా కార్యవర్గ సభ్యులు యాదయ్య, శివ, నాగేశ్, సురేశ్ పాల్గొన్నారు.